విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 18-08-2024 సంపుటి : 06 సంచిక : 330 పేజీలు : 8 వెల : రూ 3-00


## హబ్సీగూడ లో ఘోర రోడ్డు ప్రమాదం

మేడ్చల్ హబ్సీగూడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ ఆటోను ఢీకొట్టింది. ఘటనలో ఆటో ఒక బస్సు కిందకు దూసుకెళ్లింది. ఆటో డ్రైవర్, ఆటోలో ఉన్న విద్యారిని కి తీవ్ర గాయాలయ్యాయి. వారి పరిస్థితి విషమంగా వుంది. క్రేన్ సహాయంతో ఆటోను తొలగించి గాయాల అయిన వారిని ఆసుపత్రికి తరలించారు. చిన పోలీసులు

## సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక పరిస్థితిని బలహీన పరచొద్దు : ఉప రాష్ట్రపతి ధనఖడ్




అమరావతి : దేశంలో అపరమైన సహజ వనరులున్నాయని, వాటిని సరైన విధంగా వినియోగించుకోవాలని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లాలో స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వద్ద ఉన్న డబ్బు ఆధారంగా పెట్రోలు కొనుగోలు చేయరాదని, మన అవసరాన్ని బట్టి కొనుగోలు చేయాలని సూచించారు. డబ్బే ప్రధానంగా వీటిని ఇష్టం వచ్చినట్లు మనం వినియోగిస్తే భవిష్యత్ తరాలను మనం కష్టాల్లో పడేసినట్లు అవుతుందన్నారు. సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక శక్తిని బలహీన పరచడం సరికాదని పేర్కొన్నారు.నౌకాశ్రయాల నుంచి ముడి ఇనుము విదేశాలకు ఎగుమతి అవుతుందని, దీనివల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని , దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కొంత మంది మాత్రమే లబ్ది పొందుతున్నారన్నారు.దీన్ని దేశం భరించే పరిస్థితుల్లో లేదని అన్నారు.స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు వెంకయ్య నాయుడు కన్న కల సాకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దంపతులు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## వైద్యులతో చర్చలు సఫలం.. ఏపీలో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు




అమరావతి : ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల పెండింగ్ బకాయిల చెల్లింపునకు ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో వైద్యసేవలను యథావిధిగా కొనసాగించడానికి ప్రైవేట్ ఆసుపత్రుల సంఘం గ్రీన్ సిగ్నల్ తెలిపింది. శనివారం ఏపీ వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆసుపత్రుల సంఘం నాయకులతో చర్చలు జరిగాయి. చర్చల్లో వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో పాల్గొన్నారు.సోమవారం రూ. 500 కోట్లు విడుదలకు మంత్రి అంగీకరించారని సంఘం నాయకులు విజయ్‌కుమార్ తెలిపారు. వచ్చే నెలాఖరుకు మరో రూ. 250 కోట్లు విడుదల చేయాలని మంత్రిని కోరామని ఆయన వివరించారు. నెట్‌వర్క్ ఆస్పత్రులసమస్య శాశ్వత పరిష్కారానికి మంత్రి కృషి చేస్తామన్నారు.గత రెండేళ్లుగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం రూ. 2,500 లు బకాయిలు పడ్డాయి. బకాయిలు చెల్లించకపోతే ఆగస్టు15 నుంచి సమ్మెలోకి వెళతామని హెచ్చరించాయి. ఈ మేరకు రెండు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేశారు. దీంతో రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి శనివారం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఈ చర్చలు సఫలం కావడంతో రోగులు ఊపిరిపీల్చుకుంటున్నారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని

అమరావతి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని ఏకగ్రీవంతో పాటు మొత్తం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెప్టెంబర్ 8న ఏసీఏకు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయగా నిన్న శుక్రవారం ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. ఈ ఎన్నికల్లో ఏసీఏలోని అన్ని పదవులకు ఒక్కొక్కరే నామినేషన్‌లు దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్ , కార్యదర్శిగా సానా సతీష్, జాయింట్ సెక్రటరీగా విష్ణు కుమార్‌రాజు, కోశాధికారిగా శ్రీనివాస్. కౌన్సిలర్‌గా గౌరు విష్ణుతేజ్ ఎన్నికయ్యారు. అయితే తుది ఫలితాలను వచ్చే నెల 8న అధికారికంగా ప్రకటించనున్నారు.వైసీపీ ఐదేండ్ల పాలనలో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ పార్లమెంట్ సభ్యుడు విజయసాయి రెడ్డి కుటుంబ సభ్యులు చేజిక్కించుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏసీఏకు ఎన్నికలు నిర్వహించారు. టీడీపీకి చెందిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికలను సవాలుగా తీసుకుని మొత్తం కార్యవర్గం ఏకగ్రీవం కావడంలో సఫలికృతమయ్యారు.

## పోలవరానికి పట్టిన శని జగన్‌రెడ్డి.. డయాఫ్రమ్ వాల్ డ్యామేజ్ ఆరోపణలపై టీడీపీ సీరియస్

అమరావతి : పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతినడానికి చంద్రబాబు ప్రభుత్వం తప్పిదమే కారణమని వైసీపీ చేసిన ఆరోపణలపై టీడీపీ తీవ్రంగా మండిపడింది. 2019లో మొదటిసారి పోలవరం వెళ్లి, డయాఫ్రం వాల్ ఎక్కడ ? కనిపించదే అని అడిగిన మహా ఘనుడు, ఈ కట్ డ్రాయర్ ఎమ్మెల్యే అని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలవరం తీసుకెళ్లి బెట్టింగ్‌లు ఆడేవాడికి, రికార్డింగ్ డ్యాన్సులు చేసే వాడి చేతిలో పెట్టారని విమర్శించింది.రాష్ట్రానికి, పోలవరానికి పట్టిన శని జగన్ రెడ్డి అని టీడీపీ విమర్శించింది. తన స్వార్థం కోసం, తన సైకో బుద్ధితో 18 నెలల పాటు ప్రాజెక్ట్ లో చేయాల్సిన పనులు చేయకుండా, డయాఫ్రం వాల్ దెబ్బతినేలా చేసిన దుర్మార్గుడు జగన్ అని ఆరోపించింది. ఇదే విషయాన్ని నీతి ఆయోగ్ నియమించిన ఐఐటీ హైదరాబాద్ నిపుణుల కమిటీ కూడా నిర్ధారించిందని తెలిపింది. పోలవరం ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలను ఎత్తిచూపేందుకు నీతి ఆయోగ్ నియమించిన నిపుణుల కమిటీ, నాటి జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్థ ప్రణాళికతోనే డయాఫ్రం వాల్ దెబ్బతిందని నివేదిక ఇచ్చిందని చెప్పింది. డయాఫ్రం వాల్, ఎగువ కాఫర్ డ్యాం, దిగువ కాఫర్



డ్యాంలు, కేవలం పనులు చేయకుండా తాత్సారం చేసినందుకే కొట్టుకుపోయాయని తేల్చిందని పేర్కొంది.కాంట్రాక్టర్ ని మార్చటం, సరైన సమయంలో తగినంత పనులు చేయకపోవడం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం, సమన్వయ లోపం, తరచూ డిజైన్లు మార్చడం వంటి కారణాలతో, పోలవరం దెబ్బతిందని ఆ కమిటీ తేల్చిందని టీడీపీ తెలిపింది. 2019లో 13.95 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా డయాఫ్రం వాల్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, అప్పుడు పనులు చేయకుండా వదిలేయటంతో, 2020లో వచ్చిన వరదకు ప్రధాన డ్యాం వద్ద మూడు ప్రదేశాల్లోను, దిగువ కాఫర్ డ్యాంలోను విధ్వంసం సృష్టించిందని కమిటీ పేర్కొంటూ ఎగువ కాఫర్ డ్యాంలలో గ్యాప్‌లను సకాలంలో మూసివేయకపోవడం వల్లే డయాఫ్రం వాల్‌కు ఇలా అయ్యిందని తేల్చిందని పేర్కొంది.

## ఈ జిల్లాల్లో భారీ వర్షాలు..

### ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



హైదరాబాద్ ఆగస్టు 17 , తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, పరిసర ప్రాంతాలను ఆనుకొని దక్షిణ కేరళ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, పరిసరాల్లో ఉందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని వాతావరణశాఖ పేర్కొంది. కొంకణ్ నుంచి ఆగ్నేయ అరేబియా సముద్రం వరకు ఉన్న ద్రోణి.. ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఇంటీరియర్ కర్ణాకట నుంచి కొమోరియన్ ప్రాంతం వరకు దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది.జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రిసిఇల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## కోల్‌కతా ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళన

### విధులు బహిష్కరించి నిరసనలు..ధర్నాలు
### కేవలం ఎమర్జెన్సీ కేసులు మాత్రమే హాజరు

న్యూఢిల్లీ,ఆగస్ట్17 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కాకరేపుతోంది. కోల్‌కతాలో జరిగిన ఘటనపై దేశంలో వైద్యులంతా ఏకతాటిపైకి వచ్చారు. గతంలో ఏవైనా ఘటనలు జరిగేటప్పుడు స్వరాష్ట్రంలో మాత్రమే నిరసనలు జరిగేవి. తీవ్రత ఆధారంగా దేశ వ్యాప్తంగా నిరసన గళం వినిపించేది. ప్రస్తుతం కోల్‌కతా ఘటనపై ప్రతి ఒక్కరూ న్యాయం కోసం నినదిస్తున్నారు. దేశంలో వైద్యులంతా ఐక్యమై రోడ్డెక్కారు. ముందు తమ ప్రాణాలకు రక్షణ కల్పిస్తే.. తాము రోగుల ప్రాణాలు కాపాడతామంటూ వైద్యులు నినదిస్తున్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పక్షాలు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఓవైపు సీబీఐ విచారణ కొనసాగుతుండగా.. త్వరగా విచారణ పూర్తిచేసి..నిందితులను కఠినంగా శిక్షించాలంటూ పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం నిరసనల్లో పాల్గొన్నారు. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పశ్చిమబెంగాల్ బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఘటనలో నిందితులందరిని తక్షణమే అరెస్ట్ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఆసుపత్రిలోని కొందరు వైద్యులు, సిబ్బంది పాత్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ ఘటనపై తెలుగు రాష్ట్రాల్లో వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫ్యాకల్టీ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దేశవ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా శనివారం 24 గంటలపాటు వైద్య సేవల బంద్ చేయాలని నిర్ణయించాయి వైద్య సంఘాలు. అత్యవసర సేవలు మినహా అన్ని ఆరోగ్య సేవలు, సాధారణ సేవలు శస్త్రచికిత్సలు శనివారం ఉదయం 6 నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. డాక్టర్లు కేవలం ఎమర్జెన్సీ కేసులను మాత్రమే అటెండ్ అవ్వాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెల్లడించింది. ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, మెడికల్ సిబ్బంది సైతం తమ సంఘీభావం ప్రకటించి ఓపీ సేవలను నిలిపివేశారు.ఈ క్రమంలో దేశవ్యాప్తంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ నిరసన ద్వారా వైద్యులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు.వైద్యులకు కేంద్ర రక్షణ చట్టం అమలు చేయాలని, కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో బాధితురాలికి తక్షణ న్యాయం జరగాలని డిమాండ్ చేస్తు న్నారు. సెక్యూరిటీ ఆడిట్, సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అందుబాటులో ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో అమర్చిన కెమెరాల పూర్తి నివేదిక ఇవ్వాలని డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు.

## రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్ ఆగస్టు 17 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తర్వాతి రాజకీయ మజిలీ బీజేపీయేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన తనబృందంతో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే ఎందుకు భయమో అసలు కారణాన్ని రేవంత్‌రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితుల వద్ద బయటపెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు. తాను పుట్టింది బీజేపీలోనేనని.. చివరికి బీజేపీలోనే తన రాజకీయం ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్‌షాలకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. తాను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని.. అదే జెండా కప్పుకొని చనిపోతానని మోదీతో చెప్పింది.

# సంపాదకీయం

ఆదివారం 18-08-2024

## ఇక భారత్ లో యుసీసీ....

యుసిసి అన్ని వర్గాలకు మేలు మాత్రమే కాకుండా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విజన్ అయిన 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'కు అనుగుణంగా ఉంటుందని.. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' ఆలోచనాతీరుతో నడుస్తుందని బీజేపీ వర్గాలు చెబుతూ వస్తున్నాయి. అయితే, యూనీసీలోని ప్రతిపాదనల్లో బహుభార్యత్వం, బాల్య వివాహాలపై పూర్తి నిషేధం, అన్ని మతాలలోని బాలికలకు ప్రామాణికమైన వివాహ వయస్సు, విడాకుల కోసం ఎవ్వరికైనా ఒకే ప్రక్రియ ఉన్నాయనీ.. లింగ సమానత్వం, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతోనే ఈ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ఈ యూసీసీ ముసాయిదా పౌర జీవితంలోని వివిధ కోణాలకు ఆపాదించబడుతుంది. వారసత్వ హక్కులు, తప్పనిసరి వివాహ నమోదు, బాలికలకు పెరిగిన వివాహ వయస్సు, వివాహానికి ముందు వారి విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడం వంటి సిఫార్సులు ఉన్నాయి. అదనంగా, తమ వివాహాలను నమోదు చేసుకోని జంటలు ప్రభుత్వ సౌకర్యాలకు అనర్హులవుతారు. కనుక ఇది చట్టపరమైన డాక్యుమెంటేషన్‌ను తప్పనిసరి చేసే చట్టంగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే, ఈ ప్రతిపాదిత యూసీసీ చట్టం.. ముస్లిం మహిళలతో సహా ప్రతి ఒక్కరికీ దత్తత హక్కులను మంజూరు చేస్తోందని అంటున్నారు. అయితే, ఇది హలాలా, ఇద్దత్ వంటి.. విడాకులు తీసుకున్నా? భర్త మరణించిన తర్వాత స్త్రీ తప్పనిసరిగా పాటించాల్సిన ఇస్లామిక్ పద్ధతులను తొలగిస్తోంది. అలాగే, లివ్-ఇన్ రిలేషన్స్ డిక్లరేషన్‌లో ఉన్న సహజీవనాన్ని ప్రోత్సహించడం, సులభమైన దత్తత ప్రక్రియల వంటి పద్ధతులను నిషేధిస్తుంది. ప్రతిపాదిత యూసీసీ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇద్దరి మధ్య సహజీవనం అనేది చట్టం ప్రకారం నమోదు చేయాల్సి ఉంటుంది. అలాంటి సంబంధాలను నమోదు చేసుకోవడం వల్ల పురుషులు, మహిళలు ఇద్దరికీ ప్రయోజనం చేకూరుతుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. దీనితో, మహిళలు నమోదు చేసే తప్పుడు కేసులు కూడా తగ్గుతాయనీ.. అలాంటి కేసుల్లో ఇప్పుడు చట్టపరమైన పవిత్రత ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇక యూసీసీ ఇతర ముఖ్య లక్షణాలను గమనిస్తే.. కుమారులు, కుమార్తెలకు సమాన ఆస్తి హక్కులు, చట్టబద్ధమైన, చట్టవిరుద్ధమైన పిల్లల మధ్య వ్యత్యాసాలను తొలగించడం.. దత్తత తీసుకున్న, బయోలాజికల్‌గా జన్మించిన పిల్లలకు సమాన హక్కులను అందిస్తుంది. ఒక వ్యక్తి మరణించిన సందర్భంలో, ప్రతిపాదిత జఅఅ ప్రకారం, జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు సమానమైన ఆస్తి హక్కులు అందుతాయి. అటువంటి హక్కులను పరిమితం చేసిన గత చట్టాలు దీనితో రద్దుచేయబడతాయి. అయితే, ఉత్తరాఖండ్‌లో అమలు చేస్తున్న ముసాయిదాలో జనాభా నియంత్రణ చర్యలతో పాటు, ఉత్తరాఖండ్ జనాభాలో 3 శాతం ఉన్న షెడ్యూల్డ్ తెగలను మినహాయించారు. దీని ప్రకారం, ఇతర రాష్ట్రాల్లో కూడా యూసీసీని తీసుకువస్తే షెడ్యుల్ తెగలను మినహాయించి, ఇతర హిందూయేతర కమ్యూనిటీలకు వర్తించే విధంగా.. అంటే, ముఖ్యంగా.. అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న ముస్లింలకు వర్తించే విధంగా దీన్ని అమలు చేయాల్సి ఉంటుంది. జఅఅని అమలు చేసిన మొదటి భారతీయ రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించినప్పటికీ, ఇంకొన్ని రాష్ట్రాలు కూడా దీనిని అమలు చేయాలనే ఉద్దేశాన్ని పలుమార్లు వ్యక్తం చేశారు. కర్నాటకలో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ పార్టీ యూసీసీ అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అయితే ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా రాలేదు. ఇక, గతేడాది ఫిబ్రవరి 2024 నాటికి అస్సాంలో యూసీసీని అమలు చేస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ చెప్పారు. ట్రిపుల్ తలాక్ గురించి శర్మ మాట్లాడుతూ, "ఎవరూ ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటానికి అనుమతించబడరు. మన ముస్లిం మహిళల గొప్ప ప్రయోజనాల కోసం యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేయాలి" అని అన్నారు. అలాగే, జూన్ 2023లో, ప్రధాని మోడీ మహారాష్ట్రలో యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ఆ రాష్ట్రం తొమ్మిది మంది సభ్యుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఇక, 2022లో, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, హర్యానా, గుజరాత్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలు కూడా యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. అయితే, ఇంతవరకూ ఉత్తరాఖండ్ మినహా ఇతర రాష్ట్రాలు ఏవీ ప్రతిపాదనను ముందుకు కొనసాగించలేదు. అయితే, ఈ సమస్యకు మూలాలు బ్రిటీష్ వలస పాలనలోనే మొదలయ్యాయి. దీనికి హిందూ కోడ్ బిల్లు సాక్ష్యంగా నిలించింది ఒకవైపు పురుషాధిక్య సమాజం, మరోవైపు మత విశ్వాసాల మధ్య జీవిస్తున్న సమాజంలో చట్టం అమలు.. దాని లక్ష్యానికి తగ్గట్లు వ్యక్తులను, ముఖ్యంగా స్త్రీలకు రక్షణ కల్పించడం కష్టసాధ్యంతో కూడుకున్న పని. అంతకుమించి, ఈ చట్టం కుటుంబ సంబంధాల్లో మరిన్ని సమస్యలు తెచ్చే పెట్టే అవకాశం ఉందనే వాదనలూ లేకపోలేదు.

# మరణం లేని వ్యక్తి

### -నేడు రియల్ హీరో నేతాజీ అదృశ్యం అయిన రోజు

నేతాజీగా ప్రసిద్ధిగాంచిన గొప్ప స్వతంత్ర్య సమరయోదుడు సుభాష్ చంద్రబోస్. 23 జనవరి 1897న భారత దేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణం లో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు. తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభావతి దేవి. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ ర్యాంకులో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొననారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీ తో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యం ను ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వం ను సింగపూర్ లో ఏర్పరచాడు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ మరియు జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలు న్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 18 ఆగస్టు, 1945 లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదం లో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు.

# వైద్య సిబ్బందికి తగిన రక్షణ ఇవ్వండి


హైదరాబాద్, ఆగస్టు 17 (న్యూస్ పల్స్)కోల్‌కత్తాలో ట్రెయినీ డాక్టర్ పై అత్యాచారం, ఆపై హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా డాక్టర్లు, నర్సులు ఆందోళన చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఎమర్జన్సీ వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కోల్‌కత్తా డాక్టర్ హత్యాచార ఘటనపై డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది చేపట్టిన ఆందోళన, నిరసనకు తెలంగాణ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంఘీభావం తెలిపారు. కులం, మతం, ప్రాంతం అంటూ ఏదీ పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్ పై ఇంతటి దారుణానికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. 'కోల్‌కత్తా ట్రెయినీ డాక్టర్ కేసును సీబీఐ అధికారులు వేగవంతం చేయాలి. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఆ నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల ప్రిన్సిపల్స్, ఆస్పత్రుల సూపరినీటెనిడెంట్లు డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్ల, వైద్య సిబ్బంది కి భద్రత కల్పించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను అందిస్తున్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది భద్రతపై వైద్యశాఖ ఉన్నతాధికారులతో చర్చించా. ఇలాంటి ఘటనలు జరగకుండా డాక్టర్లు, వైద్య సిబ్బంది భద్రతపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా. డాక్టర్లు, నర్సులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల: పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కత్తాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో 31 ఏళ్ల పీజీ విద్యార్థిని హత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ దారుణ ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు, వైద్య విద్యార్థులు సూరారం చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ... మన దేశంలో వైద్యున్ని ఒక దైవం గా భావిస్తారు, కరోనా వ్యాప్తి లాంటి కఠిన సమయాల్లోనూ నిస్వార్థంగా తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా సేవలు అందిస్తున్నాం. కరోనా సమయంలో నెలలపాటు ఇంటికి వెళ్లని డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు. కుటుంబాన్ని దూరం పెట్టి మరీ ఎందరి ప్రాణాలు కాపాడారో అంతా చూశారు. కానీ అంత మంచి హోదాలో ఉండి, ప్రాణాలు కాపాడుతున్న తమపై ఇలాంటి ఘటనలు జరగడం దారుణం అన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న యువ డాక్టర్ పై దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేయడాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నామని చెప్పారు. కిరాతకంగా చిత్ర హింసలు పెట్టి చంపటం దారుణం అన్నారు. ఆ నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని, బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్స్, డ్యూటీ డాక్టర్స్, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ హింసాకాండలో 650 మంది మృతి.. ఐక్యరాజ్య సమితి నివేదిక..!

హైదరాబాద్, ఆగస్టు 17 (న్యూస్ పల్స్) ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో దాదాపు 650 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయంలో ఓ నివేదిక పేర్కొంది. జ్యుడీషియల్ కస్టడీలో హింసా, అరెస్టులు, మరణాలకు సంబంధించిన ఘటనలపై పారదర్శకంగా దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది. ఈ మేరకు హింసపై పది పేజీల నివేదికను సిద్ధం చేసింది. ఐరాస ఈ నివేదికను శుక్రవారం జెనీవాలో ఈ నివేదికను విడుదల చేసింది. నివేదిక ప్రకారం.. జూలై 16 నుంచి ఆగస్టు 4 మధ్య జరిగిన హింసలో 400 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో ఈ నెల 5-6 మధ్య జరిగిన హింసలో 250 మంది దుర్మరణం చెందారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేయాల్సి వచ్చింది. మీడియా నివేదికలు, పలు సంస్థలు జూలై నుంచి ఆగస్టు వరకు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన హింసల్లో 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా పేర్కొన్నాయని నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం మృతుల్లో నిరసనకారులతో పాటు పాత్రికేయులు, వివిధ దళాల భద్రతా సిబ్బంది సైతం ఉన్నారు. హింసాకాండలో వేలాది మంది గాయపడ్డారు. కర్ఫ్యూ నేపథ్యంలో సమాచారాన్ని సేకరించేందుకు వారు సైతం ఇబ్బందులుపడ్డారని.. ఇంకా మరణాలు సైతం ఎక్కువగా ఉండవచ్చని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవానికి బంగ్లాదేశ్‌లో జూన్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ఇచ్చిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే, నిరసన సమయంలో భద్రతా బలగాలు సైతం మానవ హక్కులను ఉల్లంఘించినట్లు ఆరోపణలున్నాయి. ఆందోళనకారుల పట్ల భద్రతా బలగాలు కఠినంగా వ్యవహరించాయని.. దాంతోనే పరిస్థితి మరింత దిగజారిందని నివేదిక తెలిపింది. మైనారిటీలపై దోపిడీలు, విధ్వంసం, ఆస్తులకు నిప్పుపెట్టడం ఘటనలు సైతం జరిగాయని నివేదిక చెప్పింది. దాంతో పాటు అవామీ లీగ్ కార్యకర్తలుచ నాయకులపై సైతం దాడి చేశారని.. బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించాల్సి ఉందని నివేదిక తెలిపింది.



# చాందీపురా వైరస్ లాంటి లక్షణాలు సోకిన వ్యక్తి మృతి



ఇండోర్: చాందీపురా వైరస్ లాంటి లక్షణాలతో బాధపడుతున్న వ్యక్తి చికిత్స పొందుతూ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో మృతిచెందాడు. నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ వైరాలజీ రిపోర్టు ప్రకారం 21 ఏళ్ల ఆ వ్యక్తికి చాందీపురా వైరస్ లాంటి లక్షణాలు ఉన్నట్లు తేలింది. ఆ వ్యక్తిని నగరంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చిక్సిత అందించారని, ఆ వ్యక్తి మృతిచెందినట్లు చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బీఎస్ సత్య తెలిపారు. అతనిలో చాందీపురా వైరస్ సోకిన లక్షణాలు కనిపించినట్లు ఆయన వెల్లడించారు. అతని శ్యాంపిల్‌ను ఆగస్టు 10వ తేదీన పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపారు. ఖార్గోనే ప్రాంతానికి చెందిన ఆ వ్యక్తికి ఇండోర్‌లో ఆగస్టు 6వ తేదీ నుంచి చికిత్స జరిగింది. ఇండోర్ జిల్లాలో చాందీపురా వైరస్ కేసులు కన్ఫర్మ్ కాలేదని అధికారి తెలిపారు. చాందీపురా వైరస్‌తో జ్వరం, ఇన్‌సెఫలైటిస్ వస్తుంది. ఫ్లూ తరహాలో ఈ వైరస్ వ్యాధి లక్షణాలు ఉంటాయి. దోమలు, కీటకాల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది.

# అసత్య ప్రచారపు పునాదులపై కాంగ్రెస్ గద్దెనెక్కింది.. ఎమ్మెల్యే వివేకానంద



హైదరాబాద్, ఆగస్టు 17 (న్యూస్ పల్స్) అబద్ధపు మాటలతో, అసత్య ప్రచారపు పునాదులపై కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. గండిమైసమ్మ చౌరస్తాలోని బౌరంపేట సహకార సంఘం బ్యాంకు ముందు రైతు రుణమాఫీపై ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బౌరంపేట, దుండిగల్‌కు చెందిన రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద వివేకానంద మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేటా ముంచిందని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బౌరంపేట, దుండిగల్ బ్యాంకులో 632 మంది రైతులు రుణం పొందితే.. కేవలం 14 మంది రైతులకు 4.30 లక్షలు మాత్రమే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. మిగతా 618 మంది రైతులకు 2.95 కోట్ల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిత సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పత్తాకు లేదని వివేకానంద విమర్శించారు. రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కేవలం 5 శాతం మందదికే రుణమాఫీ చేసిందని విమర్శించారు.

## ఆందోళన విరమించండి.. సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తాం : వైద్యులకు కేంద్రం విజ్ఞప్తి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో 31 ఏళ్ల ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఘటనను నిరసిస్తూ గత ఎనిమిది రోజులుగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. విధులను బహిష్కరించి బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇవాళ 24 గంటల పాటు వైద్యులు సమ్మెకు దిగారు. దీంతో దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. నిరసన చేస్తున్న వైద్యులు తక్షణమే ఆందోళన విరమించాలని కోరింది. వైద్యులు, ఇతర సిబ్బంది భద్రత కోసం ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య వృత్తిలో ఉన్నవారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని తెలిపింది. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించి వెంటనే విధుల్లోకి చేరాలని విజ్ఞప్తి చేసింది.



# యాక్టివ్ పాలిటిక్స్ లోకి భారతి...

కడప, ఆగస్టు 17 ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ టెన్షన్ తప్పిపోవడంతో రిలాక్స్ అయిన జగన్ మళ్లీ నవ్వుముఖంతో కనిపిస్తూ.. కూటమి ప్రభుత్వంపై సెటైర్లు మొదలుపెట్టారు. తాము చేసిన మేలు ఇంకా జనాల్లో ఉందంటూ మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఎండగడుతుంది కాని జగన్‌ని పెద్దగా ఎవరూ టార్గెట్ చేయడం లేదు. అసలు వైసీపీని ప్రతిపక్షంగా కూడా గుర్తించడం లేదు. వైసీపీ నేతలతో పాటు జగన్ దానిపై ఎక్కడ బెంగపెట్టుకుంటారో అన్నట్లు పీసీసీ ప్రెసిడెంట్ షర్మిల ఆ లోటు తీరుస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ ఏ ధీమాతో చెప్తున్నారో కాని షర్మిల మాత్రం వైసీపీకి అంత సీన్ లేదని తేల్చేస్తున్నారుషర్మిల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా వైసీపీని, జగన్‌ని చీల్చి చెండాడుతున్నారు. గత ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి వైసీపీకి ఎంత నష్టం చేయాలో అంతా చేశారు. ఓటమి తర్వాత కూడా వైసీపీని విడిచిపెట్టడం లేదు. సోదరుడు జగన్‌ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. ఇప్పటికీ వైసీపీ వైఫల్యాలను ఎండగడుతున్నారు. అధికారపక్షంగా కూటమి ఉన్నా విపక్షమైన వైసీపీని మాత్రమే టార్గెట్ చేస్తున్నారు. అయితే వైసీపీలో ఆమెను సమర్థంగా ఎదుర్కోవడం ఎవరి తరం కావడం లేదు. గతంలో సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటర్ ఇచ్చేవారు. ఓటమి తరువాత ఆయన సైలెంట్ అయ్యారు.ఇప్పుడు పేర్ని నాని సీన్‌లోకి వస్తున్నా.. షర్మిల దూకుడు ముందు ఆయన తేలిపోతున్నారు. దీంతో జగన్ పునరాలోచనలో పడ్డారంట. షర్మిలను కట్టడి చేయకపోతే మొదటికే మోసం వస్తుందని.. వైసీపీని బలోపేతం చేయడం కష్టమని భావిస్తున్నారంట. అందుకే ప్రత్యామ్నాయంగా షర్మిలను ఢీ కొనడానికి తన సతీమణి భారతి అయితే సరిపోతారని ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కోడలిగా, జగన్ భార్యగా ఆమె ప్రజాక్షేత్రంలో అడుగుపెడితే.. ప్రజలు ఆహ్వానిస్తారని జగన్ భావిస్తున్నారంట.జగన్ ఇండియా కూటమి వైపు చూస్తున్నారన్న ప్రచారం విస్తృతంగా జరుగుతున్న తరుణంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగన్ సారథ్యంలోని వైసీపీ ఓ పిల్ల కాలువ అని, అది ఎప్పటికైనా మహాసముద్రమైన కాంగ్రెస్‌లో కలవాల్సిందేనని ఆమె



వ్యాఖ్యానించారు. ఇండియా కూటమిలో వైసీపీ చేరుతుందన్న ప్రచారాన్ని ఖండించిన షర్మిల.. వైసీపీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని పరోక్షంగా వ్యాఖ్యానించడం ఆసక్తి రేపుతోంది.. గతంలోనే షర్మిల ఈ కామెంట్స్ చేసినా.. తాజాగా మరోసారి ఇదే అంశాన్ని ప్రస్తావించడం వెనక ఏమైనా మతలబు ఉందా..? అని రాజకీయ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.ఇండియా కూటమిలో వైసీపీ చేరుతుందనే ప్రచారాన్ని మాత్రమే ఖండించకుండా.. విలీనం అవుతుందనే తరహాలో షర్మిల చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయ వర్గాల్లో బిగ్ డిబేట్‌గా మారాయి. ఇప్పటికే ఏపీలోనూ బలపడాలని, అందుకోసం ఏమేం చేయాలన్న దానిపై కాంగ్రెస్ కసరత్తు చేస్తున్న టైంలో షర్మిల వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఆ క్రమంలో జగన్ టార్గెట్‌గా దూకుడు పెంచుతున్న షర్మిలను ఎదుర్కొనే విషయంలో వైసీపీ నానా తంటాలు పడుతోంది. ఒకరిద్దరు నేతలు షర్మిలకు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. షర్మిలదే పైచేయిగా నిలుస్తోంది. దీంతో షర్మిలను ఎదుర్కొనే విషయంలో వైసీపీ తీవ్ర కసరత్తు చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. షర్మిల విమర్శలపై స్వయంగా జగన్ నోరు మెదపలేని స్థితిలో ఉన్నారు.షర్మిల విషయంలో ఇంకా మెతక వైఖరి అవలంభిస్తే పార్టీకి నష్టం వాటిల్లుతుందని జగన్ భావిస్తున్నారంట. గతంలో మంత్రులుగా పని చేసిన రోజా, విడదల రజిని, తానేటి వనిత, పుష్ప శ్రీవాణితోపాటు మహిళా కమిషన్ చైర్మన్‌గా పని చేసిన వాసిరెడ్డి పద్మ కూడా షర్మిల చేస్తోన్న విమర్శలపై మౌనంగానే ఉంటున్నారు. దీంతో షర్మిలకు కౌంటర్ ఇచ్చేందుకు భారతితో పొలిటికల్ ఎంట్రీ ఇప్పించాలని ఆలోచిస్తున్నారంట. మరోవైపు జగన్‌ను పాత కేసులు వెంటాడుతున్నాయి. అక్రమాస్తుల కేసుతోపాటు బాబాయ్ వివేకా హత్య కేసు కూడా ఆయనకు గండంగా మారింది. జగన్ కేసులపై రోజువారి విచారణ చేపట్టాలని కోర్టులు ఆదేశాలు ఇస్తున్నాయి.కేసుల ఉచ్చులో బిగుసుకుపోయిన జగన్ అరెస్టు అయితే పార్టీని నడిపించే నేత అవసరం. అందుకే భారతిని సిద్ధం చేయాలని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. షర్మిల వాయిస్‌ను గట్టిగానే ఎదుర్కొనేందుకు భారతి సరిపోతారని అలాగే తనకు ప్రత్యామ్నాయంగా పార్టీ పగ్గాలు చేపట్టడానికి భారతి అయితేనే కరెక్ట్ అని జగన్ భావిస్తున్నారంట.తల్లి విజయమ్మ జగన్ వైపు వచ్చే అవకాశం లేకపోవడంతో.. భారతిని తెరపైకి తేవడానికే ఫిక్స్ అయ్యారన్న టాక్ వినిపిస్తుంది. మరి చూడాలి ఏం జరుగుతుందో

## టీడీపీ ఖాతాలోకి హిందూపురం

అనంతపురం, ఆగస్టు 17వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత తన బలాన్ని కోల్పోతూ వస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ నేతలు ప్రత్యామ్నాయ పార్టీలవైపు తొంగి చూస్తూ ఉన్నారు. తమ రాజకీయ భవిష్యత్తు కాపాడుకునేందుకు వైఎస్ఆర్సిపి పార్టీలో ఉంటే కనుమరుగవుతామని మరో పార్టీలోకి వలసలు వెళ్తున్న పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక మున్సిపల్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చలాయించింది. రాష్ట్రంలో ఉన్న ఒక్క తాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లను క్లీన్ స్వీట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని కోల్పోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటేనే ఎవరైనా పార్టీలో ఉంటారని ఆ పార్టీ నేతలు మరోసారి రుజువు చేసినట్లు అయింది. వైసీపీలో వారి క్యాడర్‌కు ఈక్వల్ గా తెలుగుదేశం పార్టీలో నాయకులతో చర్చించి అనంతరం తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న హిందూపురం నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వం పురపాలక సంఘాన్ని కైవసం చేసుకుంది. గత ప్రభుత్వంలో సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కంచుకోట హిందూపురాన్ని వైసిపి వశం చేసుకోవాలని గతంలో అనేక వ్యూహాలు రచించారు. అందులో భాగంగా మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించి చైర్మన్ పీఠాన్ని వైసిపి దక్కించుకుంది.హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉండగా ఆ ఎన్నికల్లో 30 మంది వైసీపీ కౌన్సిలర్లు గెలుపొందారు. 6 మంది తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, ఒకరు బిజెపి, మరొకరు ఎంఐఎం పార్టీ నుంచి గెలుపొందారు. ప్రస్తుతం టిడిపి సంఖ్యాబలం 6 ఉండగా వైసిపి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజతో పాటు మరో ఎనిమిది మంది ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో పురపాలికలో తెలుగుదేశం సంఖ్యాబలం 18కి చేరింది. మరో ఇద్దరు తెలుగుదేశం పార్టీలోకి చేరితే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ ఖాతాలో వేసుకొని ఉంది. ఇదే నెలలోనే అత్యవసర మున్సిపల్ సమావేశం నిర్వహించి చైర్మన్ పదవిని చేజిక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ ప్రయత్నాలు ఇప్పటికే మొదలుపెట్టింది. టీడీపీలో చేరిన తర్వాత మున్సిపల్ ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ మున్సిపాలిటీ టీడీపీ కైవశం చేసుకునేందుకు పార్టీ వ్యక్తిని ఛైర్మన్ పదవిలో కూర్చోబెట్టేందుకు రంగం సిద్ధమైందని లోకల్‌గా టీడీపీ లీడర్లు చెబుతున్నారు. ఆమె స్థానంలో రమేష్‌ను నియమించనున్నారని తెలుస్తోంది.మున్సిపాలిటీ మీద దృష్టి పెట్టిన తెలుగుదేశం:అధికారం కోల్పోయిన అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో ఆ పార్టీ సంఖ్యాబలం రోజురోజుకీ తగ్గుతూ వస్తుంది. నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీలో ఇప్పటికే వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నందమూరి ఖిల్లాగా ఉన్న హిందూపురం పురపాలక సంఘంలోనూ వైఎస్ఆర్సిపి చేతిలో ఉన్న పురపాలక సంఘం మరికొద్ది రోజుల్లోనే తెలుగుదేశం హస్తగతం చేసుకొనుంది ఇప్పటికే ఆ పార్టీ నుంచి చైర్మన్ ఇంద్రజతోపాటు మరో ఎనిమిది మంది కౌన్సిలర్లు టిడిపిలోకి చేరడమే ఇందుకు కారణం. దీంతో రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో తన బలాన్ని వైఎస్ఆర్సిపి కోల్పోతూ వస్తుంది. ఇంకా ఎన్ని మున్సిపాలిటీల్లో ఈ విధంగా జరుగుతుందో అని రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

## నర్సాపురంలో వైద్యుల నిరసన

నర్సాపురం,కలకత్తాలో ఆర్జీ కె ఏ ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యురాలి పై జరిగిన పాశవిక హత్యాచారం,హత్యను నిరసిస్తూ పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు ఆందోళన చేపట్టారు. ఆసుపత్రులలో వైద్య సేవలను నిలిపివేసి శివాలయం సెంటర్ నుంచి సబ్ కలెక్టరు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సబ్ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల కు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు.నరసాపురంప్రభుత్వ ఆసుపత్రి వద్ద కూడా వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు.

## పిఠాపురంపై మెగా ప్లాన్

కాకినాడ, ఆగస్టు 17, మెగాస్టార్ చిరంజీవి వారసులుగా అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్, రామ్ చరణ్‌ల స్థాయి ఏంటో అందరికీ తెలిసిందే. తమ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో లక్షలాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. పవన్ కల్యాణ్ పుణ్యామాని ఇప్పుడు ఇక్కడ చూసిన పిఠాపురం పేరు మార్మోగిపోతుంది. ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. రాష్ట్ర కేబినెట్లో డిప్యూటీ సీఎంగా కీలక భూమిక పోషిస్తున్నారు. ఎన్నికలకు ముందు పిఠాపురం నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి పవన్ కళ్యాణ్ నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఇదిలా ఉంటే పవన్ ను భారీ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం ప్రజలకోసం మెగా ఫ్యామిలీ ఒక మంచి నిర్ణయంతో ముందుకొచ్చినట్లు సమాచారం. ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు, చేబ్రోలు మధ్య పదిన్నర ఎకరాల స్థలాన్ని రామ్ చరణ్ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఈ స్థలంలో ఒక భారీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టడానికి రామ్ చరణ్– ఉపాసన ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ రవణం స్వామినాయుడు ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో వైద్య సేవల రంగంలో దేశంలోనే ప్రముఖ ఆస్పత్రిగా ఉన్న అపోలో పిఠాపురంలో ఏర్పాటు కానుంది.జనసేనాని పవన్ కళ్యాణ్ పిఠాపురంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా నియోజకవర్గంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తీసుకొస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రామ్ చరణ్ తో మాట్లాడి అపోలో ఆస్పత్రిని ఏర్పాటు చేస్తానని.. ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో పిఠాపురం నుంచి 70 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో పవన్ కళ్యాణ్ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన ఉప ముఖ్యమంత్రిగా కూడా ఉండటంతో తాను ప్రజలకు ఇచ్చిన హామీలపై పవన్ దృష్టి సారించారు. తన బాబాయ్ హామీని నెరవేర్చేందుకు పిఠాపురం నియోజకవర్గంలో పది ఎకరాల స్థలాన్ని కూడా రామ్ చరణ్, ఆయన సతీమణి, అపోలో లైఫ్ సంస్థల చైర్ పర్సన్ ఉపాసన కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నగరాల్లో అపోలో ఆస్పత్రులు సేవలను అందజేస్తున్నాయి. అంతేకాకుండా ప్రముఖ హాస్పిటల్ చైన్ గా కూడా అపోలో సంస్థలకు పేరుంది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పోటీ ద్వారా దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన పిఠాపురంలోనూ అపోలో ఆస్పత్రి ఏర్పాటుకానుంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా పవన్ పార్టీ జనసేన తరఫున ప్రచారం చేసిన ఆయన అన్న నాగబాబు కుమారుడు, ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, హీరో సాయి ధరమ్ తేజ్ సైతం పిఠాపురం తమ కుటుంబానికి ప్రత్యేక ప్రదేశంగా నిలుస్తుందన్నారు. తమ హృదయంలో పిఠాపురానికి ప్రత్యేక స్థానం ఉంటుందని ఆ సమయంలో చెప్పుకొచ్చారు. ఇదే స్థాయిలో పిఠాపురం నియోజకవర్గ ప్రజలు కూడా కులమతాలకతీతంగా పవర్ స్టార్ కు ఘనవిజయం అందించారు. దీంతో ఇచ్చిన హామీలపై డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ దృష్టి సారించారు. ఇందులో భాగంగా అతి త్వరలోనే పిఠాపురంలో అపోలో ఆస్పత్రి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన పనులు కూడా మొదలు అయ్యాయి. అపోలో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రే కాకుండా నియోజకవర్గానికి అవసరమైన ఇతర ప్రజోపయోగ పనులను చేపట్టడానికి సొంత నిధులను సైతం వెచ్చించడానికి మెగా కుటుంబం సిద్ధంగా ఉందని తెలుస్తోంది. మరోవైపు ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గం ఆయన ఆశించినట్టు దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మారబోతుందని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## నామినేటెడ్ పదవులకోసం భారీగా దరఖాస్తులు

అమరావతి,పభుత్వ శాఖల్లో నామినేటెడ్ పదవుల కోసం టిడిపి కార్యాలయానికి భారీగా దరఖాస్తులు చేరుకున్నాయి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవుల కోసం నేతలు తమ దరఖాస్తులను పార్టీ కార్యాలయంలో అందజేశారు పార్టీలో తాము చాలా కష్టపడ్డామని, ఆర్థికంగా నష్టపోయామని, తమపై కేసులు కూడా ఉన్నాయని దరఖాస్తుల్లో చూపుతున్నారు. వీటితోపాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల సిఫార్సుల లేఖలను కూడా జత చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేటాయించాలని ఇప్పటి వరకు సుమారు 23 వేల దరఖాస్తులు పార్టీ కార్యాలయానికి వచ్చాయి. భారీగా దరఖాస్తులు రావడంతో వీటిని వడపోసే కార్యక్రమం టిడిపి చేపట్టింది. అందరికీ ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేస్తోంది. దీని కోసం పది మందితో ఒక కమిటీని పార్టీ అధిష్టానం ఏర్పాటు చేసింది. ప్రోగ్రామ్స్ కమిటీ నుంచి వచ్చిన దరఖాస్తులను ఈ కమిటీ పరిశీలించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వద్దకు తీసుకెళ్తున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ వడపోత తరువాత ఎవరికి ఏ పదవులు దక్కుతాయో స్పష్టత ఉంటుందని అంటున్నారు.సీట్లు కోల్పోయిన వారికే తొలి ప్రాధాన్యత టిడిపి–బిజెపి జనసేన పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన నేతలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా 31 మంది నేతలు తమ సీట్లను త్యాగం చేశారు. వీరితోపాటు ఇతరుల కోసం సీట్లు త్యాగం చేసిన వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ఆ తరువాత పార్టీకి ఆర్థికంగా విరాళాలు అందించిన వారిని కూడా పరిశీలించాలని చూస్తోంది. సెప్టెంబరులోపు పూర్తి చేయాలనే లక్ష్యంనామినేటెడ్ పదవుల మొత్తాన్ని సెప్టెంబరులోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయినా, ఇప్పటి వరకుఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదనే అసంతృప్తి నాయకులు, కార్యకర్తల్లో ఉందని అధినాయకులు భావిస్తున్నారనిపార్టీ నేతలు అంటున్నారు. కాబట్టి వీలైనంత త్వరగా భర్తీ చేయాలనిచూస్తున్నారు. తొలిదశ జాబితా వారంలోపు వచ్చే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు. రాష్ట్ర స్థాయిలో సుమారు 103 కార్పొరేషన్లు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో ఛైర్మన్తోపాటు 11 మందికి డైరెక్టర్లుగా నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. తద్వారా 1,130 మంది వరకు నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇవి కాకుండా మరో 300 పదవులు ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## దువ్వాడ రాజకీయ సన్యాసం



శ్రీకాకుళం, ఆగస్టు 17 తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం ఇంకా సద్దుమణగలేదు. వివాదంలో రాజీ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాన్నివ్వడం లేదు. మరోవైపు ఈ వ్యవహారంపై వైసీపీ అధినాయత్వం కూడా ఫోకస్ చేసినట్టు చెబుతున్నారు. ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ పంచాయితీకి ఇప్పట్లో ఎండ్ కార్డు పడేలా కనిపించడం లేదు కానీ ఆయన రాజకీయ జీవితానికి మాత్రం ఫుల్‌స్టాప్ పడేలా ఉందంటున్నాయి వైసీపీ వర్గాలు. చాలా కాలంగా జరుగుతున్న పరిణామాలు ముఖ్యంగా పది రోజుల నుంచి రగులుతున్న వివాదాలపై వైసీపీ అధినాయకత్వం చాలా కోపంగా ఉందని వార్తలు వస్తున్నాయి. దువ్వాడ శ్రీనివాస్ శ్రీనివాస్ వ్యవహారంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని జగన్ ఆలోచిస్తున్నారని టాక్ నడుస్తోంది. ఆయనపై భార్య బిడ్డలే పోరాటం చేయడం న్యాయం చేయాలంటూ రోడ్డు కెక్కడం పార్టీకి నష్టం కలిగిస్తుందని అంటున్నారని తెలుస్తోంది. వేరే స్త్రీతో కలిసి ఉంటానని భార్య బిడ్డలపై శ్రీనివాస్ చేసిన కామెంట్స్ అన్నీ పార్టీ అధిష్ఠానం నిశితంగా గమనిస్తోంది. అందుకే సరైన టైంలో దీనిపై కీలకమైన నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. విజయసాయిరెడ్డి విషయంలో పార్టీ సరిగా స్పందించలేదనే అపవాదు ఉండనే ఉంది. ఇప్పుడు దువ్వాడ వ్యవహారంలో కూడా చూసీచూడనట్టు ఉంటే కచ్చితంగా పెద్ద నష్టం వాటిల్లుతుందని అంటున్నారు. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ సభ్యత్వాన్ని రద్దు చేయాలని భావిస్తున్నారని సమాచారం. అంతే కాకుండా పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేస్తారని అనుకుంటున్నారు. ఇదే విషయంపై ఇప్పటికే కీలకమైన నేతలతో చర్చలు కూడా జరిగాయని అంటున్నారు. ఇదే జరిగితే మాత్రం దువ్వాడ రాజకీయ జీవితానికి ఎండ కార్డు పడినట్టే అంటున్నారు జిల్లా నాయకులు. కాంగ్రెస్‌తో రాజకీయ ప్రయాణం ప్రారంభించి రాజశేఖర్ రెడ్డికి చేరువై... జగన్‌కు దగ్గరై కీలకమైన నేతగా ఎదిగారు దువ్వాడ శ్రీనివాస్. జగన్‌కు అండగా ఉంటూ ఎవరైనా ఆయన్ని విమర్శిస్తే విరుచుకుపడే ఇలాంటి నేత దూరం చేసుకోవడం వైసీపీకి కష్టమే అయినా ఇప్పుడున్న పరిస్థితుల్లో తప్పదని అంటున్నారు. మూడు దశాబ్దాల పాటు ఎంతో కష్టపడి..ఎన్నో బాధలను దిగమింగుతూ.. కష్టాలను దాటుకుంటూ.. ఒక్కో ఇటుకను పేర్చి..ఇంతింతై..ఎదిగిన శ్రీనివాస్..ఒక్క వివాదంతోనే తెరమరుగయ్యే పరిస్థితులు దాపురించాయి. ఎవరూ ఊహించని విధంగా ఆయన భవిష్యత్తు ఇలా డైలమాలో పడింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లా కాళింగుల్లో కీలకంగా ఎదిగిన నేతల్లో దువ్వాడ శ్రీనివాస్ ఒకరు. మొదట్లో తమ్మినేని సీతారామ్‌కు అధిక ప్రాధాన్యత ఉండేది. తర్వాత దువ్వాడ శ్రీనివాస్‌కి కూడా ఆస్థాయి ఇంపార్టెన్సీ లభించింది. ఇలా కీలకంగా ఎదుగుతున్న నేత గ్రాఫ్ సడెన్‌గా పడిపోవడంతో ఆ సామాజిక వర్గంలో కూడా ఆందోళ వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో కీలకమైన నేతలుగా ఎదిగే క్రమంలో ఎలాంటి తప్పులు చేయకూడదో అనేందుకు దువ్వాడ శ్రీనివాస్ ఉదంత ఒక ఉదాహరణగా చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు

## భారీగా పెరగనున్న రేషన్ డిపోలు

కాకినాడ, ఆగస్టు 17 ఏపీలోని కూటమి ప్రభుత్వం రేషన్ షాపులపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇప్పటికే కొత్త కార్డుల జారీపై కసరత్తు షురూ చేయగా... దుకాణాల సంఖ్యను కూడా పెంచాలని నిర్ణయించింది. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా కొత్తగా 4 వేల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది.కొత్త రేషన్ కార్డుల జారీకి ఆంధ్రప్రదేశ్ లో రంగం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన డిజైన్లను పౌరసరఫరాల శాఖ పరిశీలించే పనిలో పడింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. ముందుగా కొత్తగా పెళ్లైన వారికి త్వరితగతిన కార్డులను పంపిణీ చేస్తారని సమాచారం. ఇదిలా ఉంటే? రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పంపిణీ కేంద్రాలను పెంచాలని సర్కార్ నిర్ణయించింది. రేషన్ పంపిణీ మరింత సజావుగా సాగడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 29 వేలకుపైగా రేషన్ దుకాణాలు ఉండగా?. కొత్తగా మరో 4 వేల కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. నిర్దేశిత సమయంలో లబ్ధిదారుడికి రేషన్ అందించటమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎక్కువ రేషన్ కార్డులు ఏ పరిధిలో ఉంటే అక్కడ ఈ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీనిపై పౌరసరఫరాల నుంచి ప్రకటన వస్తుంది.ప్రస్తుతం ఉన్న రేషన్ దుకాణాల్లో కొన్నింటికి ఇన్‌ఛార్జ్ డీలర్లు ఉన్నారు. అయితే ఇలాంటి పరిస్థితులు ఎక్కడైతే ఉన్నాయో? వాటిని గుర్తించాలని సర్కార్ నిర్ణయించింది. త్వరితగతిన ఆయా ఖాళీలను కూడా భర్తీ చేసే చర్యలను ప్రారంభించనుంది. ప్రాథమిక వివరాల ప్రకారం? 6 వేలకుపైగా డీలర్ల ఖాళీలు ఉన్నట్లు గుర్తించారుకొత్త రేషన్ కార్డుల డిజైన్లను పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ?త్వరలోనే తుది డిజైన్ ను ఖరారు చేయనుంది. ఆ వెంటనే కార్డుల జారీ కోసం ప్రకటన వెలువడనుంది. అయితే ఇకపై రేషన్ కార్డు తీసుకోవాలనుకునే కొత్త జంట.. తప్పనిసరిగా మ్యారేజీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను సమర్పించాల్సి ఉంటుంది. ఇటీవలే ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా రేషన్ కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. కొత్త కార్డులను డిజైన్ చేసే పనిలోనే ఉన్నామని చెప్పారు.కొత్తగా వివాహమైన జంటలు కొత్త రేషన్ కార్డు కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని?. ఇలాంటి సమస్యలను పరిష్కరించే దిశగా నిర్ణయం తీసుకోబోతున్నామని నాదెండ్ల తెలిపారు. వివాహం చేసుకొని రేషన్ కార్డులో పేర్లు లేనివారిని గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఓ కార్యక్రమాన్ని చేపడుతామనిపేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులను తప్పకుండా జారీ చేస్తామని స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా ముందుగా ఎవరైతే వివాహం చేసుకుని పేర్లు నమోదు చేసుకోలేదో వారిని గుర్తిస్తామని మంత్రి నాదెండ్ల క్లారిటీ ఇచ్చారు. మొత్తంగా చూస్తే త్వరలోనే ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పట్టాలెక్కే అవకాశం ఉంది.

# నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామీణ వైద్యుల నిరసన.




నందికొట్కూరు := కలకత్తాలో ఆర్ జి ఎస్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్లో మహిళా డాక్టర్ ను అతికిరాతనంగా మానభంగం చేసి హత్య చేసినందుకు నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామీణ వైద్యులు అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రాణం పోసే వైద్యులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి, పట్టణ గౌరవ అధ్యక్షులు రమణ, తాలూకా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమణ, డాక్టర్ ఎండి కుమార్, డాక్టర్ వనజ, డాక్టర్ ఎం ఎం భాష, డాక్టర్ నిర్మల, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ మీనాక్షి, డాక్టర్ ఎండి మహమ్మద్, డాక్టర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం తెలుగు యూనివర్సిటీ సమీపంలో చిరుత పులి సంచారం

శ్రీశైలం,నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రంలోని తెలుగు యూనివర్సిటీ వద్ద గల ప్రహరీ గోడపై చిరుత పులి సంచరించడం స్థానికంగా కలవరపెడుతుంది. ఈరోజు సాయంత్రం 6 గంటల సమయంలో రుద్రపార్కు సమీపంలోని ప్రహరీ గోడపై చిరుతపులి నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న కొందరు చిరుతపులి సంచారాన్ని వారి సెల్ ఫోన్ లో వీడియో దృశ్యాలను చిత్రీకరించారు

సాయంత్రం సమయంలోనే చిరుతపులి జన సంచారంలోకి రావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తరచూ పలుమార్లు ఇదే పరిసర ప్రాంతాల్లోనే చిరుత పులి సంచారాన్ని తాము చూసామంటూ స్థానికులు చెబుతున్నారు అయితే ఈవిషయంపై అటవీశాఖ అధికారులు,దేవస్థానం అధికారులు చిరుత పులి తిరుగుతున్న ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.మరోపక్క అటవీ ప్రాంతం దగ్గరలోనే ఉండడంతో చిరుత పులులు పలుమార్లు సంచరించడం పరిపాటిగా మారింది...

# జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విలియం కేరి జయంతి వేడుకలు



.కర్నూలు ఆగస్టు 17:విలియం కేరి 263వ జయంతి వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. కర్నూలు లోని కిడ్స్ వరల్డ్ లోఉన్న టీజీవీ మందిరంలో జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విలియం కేరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు పార్వతమ్మ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్లకు, విలేకర్లకు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులను ముఖ్య అతిథి పార్వతమ్మ, జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు రవికుమార్ సన్మానించారు. విలియం కేరి బైబిల్ ను గ్రీకు బాష నుంచి తెలుగు బాషతో పాటు భారతదేశం లోని అన్ని భాషల్లో అనువాదం చేశారు. విలియం కేరి కృషి వల్లే నేడు పవిత్ర గ్రంధాలు అందరికీ అందుబాటులో ఉన్నాయని ముఖ్య అతిథి తెలిపారు. సమాజానికి సేవ చేస్తున్న వారిని సన్మానించడం హర్షంచదగ్గ విషయం అని పార్వతమ్మ తెలిపారు. జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి విలియం కేరి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని రవికుమార్ తెలిపారు. విలియం కేరి గొప్ప తనాన్ని పాస్టర్లు వివరించారు. ఈకార్యక్రమంలో పార్వతమ్మ, రవికుమార్, పాస్టర్లు విక్టర్ ఇమ్మానియేలు,ఆర్.పీ.సజ్జీవన్,కేజే.విజయ్ కుమార్, సదానందం, పుష్పరాజ్,ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య అధికారి నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

నంద్యాల కుందనవోలు ఆగస్టు 17నంద్యాల జిల్లా వైద్య అధికారి ఆర్ వెంకటరమణ ఈరోజు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు నారాయణపురంలోని ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషెంట్ సమాచారాన్ని పరిశీలించారు అక్కడ ఉన్నటువంటి వైద్య సిబ్బందికి వచ్చినటువంటి రోగులతో స్నేహపూర్వకంగా ఉండాలని వారికి కావలసినటువంటి సౌకర్యాలను చేకూర్చాలని తెలియపరిచారు చిన్న పిల్లలు మరియు బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని అలాగే గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు ఇమినైజేషన్ సక్రమంగా జరిగేటట్లు ఆరోగ్య సిబ్బందికి తెలియపరిచారు ఆన్లైన్లో ఉన్నటువంటి ఆర్ సి హెచ్ సమాచారాన్ని పరిశీలించారు

# 100 రోజుల ప్రణాళికలో పొందుపరచిన లక్ష్యాలను సాధించాలి

**రెవెన్యూ సదస్సులను సీరియస్ గా తీసుకోవాలి**
**ఈ నెల 20 వ తేది నుండి స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియను ప్రారంభించాలి**
**అక్టోబర్ 2వ తేదీ నాటికి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్స్ నిర్వహణ లోకి రావాలి**
**వంద రోజుల్లో 6079 ఇళ్లను నిర్మించాలి**
**ఉపాధి హామీ కింద కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

విభారే న్యూస్ కర్నూలు,ప్రతినిధి. ఆగస్టు 17: 100 రోజుల ప్రణాళికలో పొందుపరచిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సదస్సులు, హౌసింగ్, ఉపాధి హామీ తదితర అంశాల పై తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద రోజుకు, ఏడాది, 5 ఏళ్ల లక్ష్యాలను ఏర్పరుచుకుని జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ముందుగా వంద రోజుల ప్రణాళిక లో కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా మండల, జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రెవెన్యూ సదస్సులను అధికారులు సీరియస్ గా తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి ప్రభుత్వం త్వరలో తేదీలను ప్రకటిస్తుందన్నారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల ప్రతి సోమవారం సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి ఎక్కువగా వస్తున్నారన్నారు.. సమస్య ను అర్థం చేసుకుంటే పరిష్కారం సులువు అవుతుందని, అందువల్ల రెవెన్యూ సదస్సులకు ముందు ఆర్ఓఆర్ యాక్ట్ నియమ నిబంధనలను పూర్తి స్థాయిలో చదవాలన్నారు. సీసీఎల్ ఏ లో పని చేస్తున్న సమయంలో భూ సమస్యలకు సంబంధించి సుమారుగా వెయ్యి ఎఫ్ఏక్యూ (ఈంఖీ) లను తయారు చేసి అన్ని మండలాల తహశీల్దార్లకు పంపామన్నారు. వాటిని చదువుకుంటే ఏ సమస్యను ఎలా పరిష్కరించవచ్చు అని అవగాహన వస్తుందన్నారు.. సదస్సులకు వెళ్లే సమయంలో ఆర్ఓఆర్ 1బి, అడంగల్, పాత ఆర్ఓఆర్, రీసర్వే డేటా, ఆర్ఎస్ఆర్, విలేజ్ మ్యాప్, సెటిల్మెంట్ రికార్డు తదితర రికార్డ్స్ అన్నీ తీసుకొని వెళ్లాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వక్ఫ్, దేవాదాయ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను కూడా అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..ఫ్రీ హోల్డ్ ల్యాండ్ కి సంబంధించి గ్రామాల వారీగా సర్వే నంబర్ ల ప్రకారం ప్రొఫార్మాను ప్రతి మండలానికి పంపించడం జరిగిందని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆ సర్వే నెంబర్లను వెరిఫై చేసి, ప్రొఫార్మా లో రూపొందించి 15 రోజులలోపు పూర్తి చేసి నివేదికలను పంపాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు..ఆగస్టు 20వ తేది నుండి స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 ప్రక్రియను ప్రారంభించాలని కలెక్టర్ ఈఆర్వో, ఏఈ ఆర్వో లను ఆదేశించారు..ఇందులో భాగంగా బిఎల్ఓ లతో ఇంటింటి పరిశీలన చేయించాలన్నారు.. జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. 2025వ సంవత్సరం జనవరి 6వ తేది నాటికి ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల వారీగా పెండింగ్ లో ఉన్న క్లెయిమ్,అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రమంతటా జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలో చెత్త సంపద తయారీ కేంద్రాలు తప్పనిసరిగా నిర్వహణ లోకి రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. 484 గ్రామ పంచాయతీలకు గాను ఇప్పటివరకు 376 చెత్త సంపద తయారీ కేంద్రాలు పూర్తి అయ్యాయని, పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.2,3 రోజుల్లో అన్ని చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయి, ఏమి అవసరం అనే వివరాలతో నివేదిక పంపాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు.. 15 రోజుల తర్వాత స్పెషల్ ఆఫీసర్లను పంచాయతీలకు పంపించి షెడ్ ల నిర్మాణ పురోగతిపై పరిశీలన చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. సైట్ సమస్యలు ఉన్న పంచాయతీల్లో తహసీల్దార్లు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అప్రోచ్ రోడ్డు లేని చోట ఉపాధి హామీ నిధులతో రోడ్ వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. హౌసింగ్ కి సంబంధించి 100 రోజుల ప్రణాళికలో లక్ష్యంగా నిర్ణయించుకున్న 6,079 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ మోడీలు,హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ముందుగా రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ లెవెల్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల ను పూర్తి చేయాలన్నారు..ఆదోని బీటీఎజీని, ఎమ్మిగనూరు బీటీఎజీని లో లక్ష్యాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రణాళికా బద్ధంగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. గత వారంలో ఇళ్ల నిర్మాణాల స్టేజ్ కన్వర్షన్ పనులలో పురోగతి ఏ మాత్రం లేదని, ఇప్పటి నుండి పురోగతి చూపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపిడిఓ, డి ఈ, ఏ ఈ లు ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు లక్ష్యాల్ని నిర్దేశించి, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి తీసుకొని రావాలన్నారు. ఉపాధి హామీలో భాగంగా ఇళ్ళ నిర్మాణాల్లో 90 పర్సన్ డేస్ కల్పన ను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ఉపాధి హామీ పనులకు సంబంధించి జాబ్ కార్డులు ఉన్న వారికి పనులు కల్పించడంలో ఇతర జిల్లాలు 70 శాతం, 60 శాతం చేస్తుంటే కర్నూలు జిల్లా కేవలం 50 శాతం సాధించడం జరిగిందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఒకవైపు ప్రజలు ఉపాధి కోసం ఇతర జిల్లాలకు వెళ్తుంటే, పనులు కల్పించడంలో వెనుకబడి ఉండడం ఏంటి అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఇకపై పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. కుటుంబానికి వంద రోజులు ఉపాధి కల్పనలో కూడా కర్నూలు జిల్లా 25వ స్థానంలో ఉందని, ఇందులో కూడా పురోగతి చూపించాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, ఏపిడి లను ఆదేశించారు. ఇనాక్టివ్ జాబ్ కార్డుల వివరాల నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పీడిని ఆదేశించారు.ఓడిఎఫ్ ప్లస్ సంబంధించి వంద రోజులో 60 గ్రామ పంచాయతీలను లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ లకు సంబంధించి చిప్పగిరి, మద్దికెర, హ్వాళగుంద మండలాల్లో నిర్దేశించిన ఇండికేటర్స్ ను వంద శాతం త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 23వ తేదీన జిల్లా అంతటా అన్ని గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ గ్రామ సభల్లో ఇంత వరకు జరిగిన ఉపాధి హామీ పనులు, 2025-26వ సంవత్సరాలకు ఏ పనులు ప్రతిపాదించాలని అనే అంశాలపై చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22వ తేదిన పెద్ద ఎత్తున ప్లాంటేషన్ కార్యక్రమం చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డ్వామా, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు..జాయింట్ కలెక్టర్ బి.నవ్య మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్ కు సంబంధించి సెప్టెంబరు 15వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. విఎఎ, ఎంఎఓతో పాటు విఆర్ఎ లు త్వరితగతిన ఈక్రాప్ బుకింగ్ పూర్తి అయ్యేలా చూడాలన్నారు. కౌలుదారు పేరు కూడా తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ లో కనిపించాలన్నారు. అదే విధంగా బీడు, బంజరు, వ్యవసాయానికి ఉపయోగించని భూముల వివరాలను విఆర్ఓలతో ఒక వారంలో మ్యాపింగ్ పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను జేసీ ఆదేశించారు.సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు ,హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మౌమిత ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- పిడిఎస్యు, పి ఎస్ ఎఫ్ఐ ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్స్ అసోసియేషన్.**




నందికొట్కూరు := కలకత్తా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ లో ట్రైనీ డాక్టర్ గా చదువుతున్న డాక్టర్ మౌమితా ను అత్యాచారం చేసి ఆపై హత్యను ఖండిస్తూ విద్యార్థి సంఘాలు పిడిఎస్యు పి ఎస్ఎఫ్, ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ నుంచి 400 మంది విద్యార్థినీలతో ర్యాలీగా వచ్చి పటేల్ సెంటర్లో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షతగా పి ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డక్కా కుమార్ అధ్యక్షత వహించగా పిడిఎసు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే . ఆది నందికొట్కూరు జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ రాంబాబు, గైనకాలజీ స్పెషలిస్ట్ రాజలక్ష్మి, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అమ్మాయిల పైన చిన్న పిల్లల పైన డాక్టర్స్ పైన అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అని వారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న అమ్మాయిల పైన హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని వారన్నారు అమ్మాయిలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వారన్నారు. డాక్టర్ మౌమిత ను అత్యాచారం చేసింది ఒకరు కాదు ఇద్దరు కాదు అనేకమంది అత్యాచారం చేశారని అమ్మాయి మృతదేహం లో 150 గ్రాముల స్పెర్మ్ ఉందని శరీరంపై బలమైన ఘాట్లు ప్రైవేట్ పాట్ల నుంచి కళ్ళలో నుంచి రక్తం ధారాళంగా కారిందని వారు అన్నారు. డాక్టర్ మౌమిత మృతదేహాన్ని ఒక రోజు వరకు తల్లిదండ్రులకు చూపించకపోవడం ఏంటని కాలేజీ సూపర్నెంట్ స్వయంగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది అని చెప్పడం ఏంటని వారు ప్రశ్నించారు. సెమినార్ హాల్ దగ్గర ఒక తాగుబోతు మద్యం సేవిస్తూ మద్యం మత్తులో అమ్మాయిపై అత్యాచారం చేశాడు అని పైకి చూపెడుతూ పోలీసు వ్యవస్థ సూపర్నెంట్ తమ డొల్లతనం బహిరంగంగా అందరికీ అర్థం అవుతుంది. మౌమిత ను అత్యాచారం చేసిన సెమినార్ హాలును రౌడీ మూకలు దాడి చేస్తుంటే పోలీసులు ప్రభుత్వము చోద్యం చూస్తున్నట్లుగా ఉండడం సిగ్గుచేటు తమ అమ్మాయి మౌనితను అత్యాచారం చేసిన వారిలో సూపర్నెంట్ కూడా ఉండి ఉంటాడని అనుమానంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసును సి బి సి ఐ డి కి కి అప్పగించారే తప్ప అమ్మాయికి న్యాయం చేయాలని ఆలోచన వారిలో ఉంటే అత్యాచారం జరిగి 8 రోజులవుతున్న ఇంతవరకు అత్యాచారం చేసిన నిందితులను కనిపెట్టకపోవడం సిగ్గుచేటు హాస్పటల్లో ఎక్కడ చూసినా సీసీ కెమెరాలు ఉంటాయి సెమినార్ హాల్లో వివిధ జీవిగా ఉన్న అలాగే అత్యాచారం జరిగిన ప్రదేశంలో సీసీ కెమెరాలు ఉంటాయి సిసి ఫుటేజ్ ను ఎందుకు బయట పెట్టడం లేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు డాక్టర్ల పైన మేజర్ల పైన మైనర్ల పైన నానాటికి అత్యాచారాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని శిక్షలు కఠినంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వారు అన్నారు ప్రపంచంలోనే అత్యాచారాలు జరిగే దేశంగా మన దేశాన్ని మిగతా దేశాలు అభివర్ణిస్తున్నాయని అన్నారు మౌమితకు న్యాయం జరగకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని డాక్టర్లు తమ వృత్తులను పక్కన పెట్టేసి న్యాయం కోసం పోరాడుతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల హెడ్ నర్సు భువనేశ్వరి, అల్వాల హాస్పిటల్ గురువయ్య గ్రామీణ వైద్యురాలు మరియు టిడిపి మహిళ పట్టణ అధ్యక్షురాలు మీనాక్షి, జనతా హాస్పిటల్ డాక్టర్ జహీర్ అహ్మద్, పిడిఎసు యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ గణేష్ జగదీష్ శివ నరసింహ పి ఎస్ ఎఫ్ నాయకులు కిషోర్ రాజు ఎస్ బి వై ఎఫ్ నాయకులు అశోకు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190